గ్రామీణ క్రీడలను ఆదరించాలి

- బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు

సందెరాళ్లకు పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు

గట్టు, ఏప్రిల్ 20 : గ్రామీణ క్రీడలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ నాయకుడు బాసు హన్మంతు అన్నారు. మండలంలోని బలి రేలో దిగంబర స్వామి ఉత్సవాల సందర్భంగా సందెరాళ్లు ఎత్తే పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సందెరాళ్లకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, ఉర్సులు, పండగ సందర్భం గా మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో క్రీడా పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చడం ఆనందదాయకమన్నారు. క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ చూపాలని, క్రీడల్లో కూడా మంచి అవకా శాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంగడి బస్వరాజు, నూర్‌పాషా, వెంకటేశ్, బాసు గోపాల్, రామునాయుడు, వీరేశ్, బొజ్జయ్య నాయుడు, కర్రెప్ప, హన్మంతు, ఈరన్న, నల్లగట్టు రాముడు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా వెంకటేశ్వర్‌రెడ్డి, మండ్ల కుర్మయ్య



జిల్లా నూతన కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 20 : జిల్లా కేంద్రంలోని సూర్య చంద్ర పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేశ్వర్‌రెడ్డి, మండ్ల కురుమయ్యలను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 15మండలాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు హాజరై పరిశీల కుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, కబడ్డీ లెజెండ్ జగదీశ్‌యాదవ్ హాజరై మాట్లాడారు. తెలంగాణలో 33 జిల్లాల్లో కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రజాస్వామ్య బద్ధంగా కమిటీలు వేయడం గర్వంగా ఉందని, క్రమశిక్షణకు మారుపేరు కబడ్డీ అసోసియేషన్ నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 80 క్రీడాంశాలు ఉన్నప్పటికీ 33 జిల్లాల్లో కమిటీలు ఉన్న ఏకైక సంఘం అని అన్నారు. వనపర్తి జిల్లా కబడ్డీ హబ్‌గా నిలిచిందని అందుకు నిదర్శనం ఇటీవల మూలమల్ల ప్రాంతానికి చెందిన శివకృష్ణ దేశం తరపున ప్రో కబడ్డీకి ఎంపికై శిక్షణ పొందుతున్నారన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన నందిని డెహ్రాడూన్‌లో జరుగనున్న పోటీల్లో దేశం తరుపున పాల్గొంటుందని , జూనియర్ బాలికల విభాగంలో బెస్ట్ క్యాచర్‌గా అనూష ప్రతిభ చాటిందన్నారు. అనంతరం అనూషను ఆమె తల్లిదండ్రులను శాలువా, పూలమాలతో సన్మానించారు.

దాతల అభినందనలు

జిల్లాలో గ్రామీణ క్రీడా అయిన కబడ్డీని ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని మూలమల్లకు చెందిన పద్మ జాడ్డీ కబడ్డీ క్రీడకు రెండు కరాల స్థలం ఇవ్వడం జరిగిందని అందుకు ఆమెను శాలువా, పూలమాలతో అభినందించారు. నూతనంగా అధ్యక్షుడు వెంకటేశ్వర్ డ్డి జిల్లా కేంద్రంలో కబడ్డీ అసోసియేషన్ భవన నిర్మాణానికి తన ప్లాట్ స్థలాన్ని ఇస్తానని ప్రకటించడం అభినందనీయమని ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. జిల్లాలను ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతిభా క్రీడాకారులను వెలికితీసి రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని, అందుకు ప్రతిభా క్రీడాకారులకు ఆర్థిక సహాయ, సహకారాలు అందించేందుకు రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

ఆత్మకూర్ అగ్నిమాపక కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారి శ్రీనివాసులు సిబ్బంది

అమరచింత, ఏప్రిల్ 20: ఆత్మకూర్ మండలంలో వారంరోజులుగా వివిధ గ్రామాలతో పాటు, పట్టణంలోని పాఠశాలలు, పెట్రోల్ బంకులు, షాపింగ్‌మాల్లో అగ్నిప్రమాదక నివారణలపై ప్రజలకు అవగాహన కల్పించారని ఆత్మకూర్ అగ్రిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసులు తెలిపారు. అగ్రిమాపక వారోత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆదివారం ఆత్మకూర్‌లోని అగ్నిమాపక కేంద్రంలో పట్టణ ప్రజలకు సిబ్బందితో కలిసి ఇండ్లల్లో విని యోగించే ఇన్వర్టర్ల వల్ల జరిగే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారంరోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్రిమాపక వారోత్సవాలు నేటితో ముగిసాయని తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కృష్ణ, రాముడు, నాగర్జున్, వెంకటేశ్వర్, భీమేశ్వర్ డ్డి, మోహన్ ఉన్నారు.

అకాల వర్షానికి తడిసిన పొగాకు పంట

- ఆదుకోవాలని అన్నదాతల డిమాండ్

తడిసిన పొగాకు పంటను పరిశీలిస్తున్న రైతులు

అలంపూర్, ఏప్రిల్ 20: అకాల వర్షానికి తడిసిన పొగాకు ఆయా కంపెనీలు కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం ఈదన్న డిమాండ్ చేశారు. ఆదివారం కురిసిన వర్షాలకు పొలాల్లో మండెలు వేసుకున్న పొగాకు పంట తడిసి ముద్దయిన పంటను పరిశీలించారు. పొగాకు కొనుగోలు చేసే ప్రైవేట్ కంపెనీలు ఇదిగో, అదిగో అంటూ కాలయాపన చేయడంతో చేతికందిన పంటమట్టి పాలు అవుతోందని ఆయన ఆయా కంపెనీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కంపెనీలు రైతులకు పర్మిషన్‌లు ఇచ్చి కొనుగోలు చేయడానికి ఎందుకు కాలయాపన చేస్తున్నారో చెప్పాలన్నారు. అన్నదాతలను ఆదుకోకపోతే కొనుగోలు కేంద్రాల వద్ద, జాతీయ రహదారులపై ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఇంత కాలం ఎటువంటి ఇబ్బందులు లేకున్నా రైతులను పదే పదే కేంద్రాల చుట్టూ తిప్పించకుండా పంటను కేంద్రానికి తీసుకురావడానికి ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు.

తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన ఘనత కేసీఆర్‌దే..

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

గోపాల్‌పేట, ఏప్రిల్ 20 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకలి తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్ అన్నారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలని కోరుతూ..మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించి లక్షాధికారును చేసిన ఘనత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ డ్డే దక్కుతున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ, కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ఆయన వరంగల్ సభ వాల్ పోస్టర్‌ను విడుదల చేసి పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నకుమారి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు తిరుపతి యాదవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకటయ్య ఆయా గ్రామంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

పెద్దమందడి, ఏప్రిల్ 20: ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరిగే కేసీఆర్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి, గట్లఖానాపూర్, స్కూల్ తండా, వెల్టూర్ గ్రామాల్లో రజతోత్సవ సన్నాహక సమావేశం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ముందుగా రజతోత్సవ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హయాంలో లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కేసీఆర్ తలపెట్టిన రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంత చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణుయాదవ్, మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు విట్ల శశివర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నాయకులు సునీత, తిరుపతయ్య, చంద్రయ్య, సతీశ్, రఘువర్ధన్ డ్డ, వెంకటేశ్, హన్మంతు, సురేశ్, కృష్ణారెడ్డి, యాదయ్య ఉన్నారు.

వనపర్తి పట్టణంలో..

వనపర్తి టౌన్, ఏప్రిల్ 20 : ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో జరుగనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, కార్యదర్శి గంధం పరంజ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 17, 18, 19, 20, 21 వార్డుల్లో రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజతోత్సవ సన్నాహక సమావేశానికి మహిళలు, యువకులు విద్యావంతులు, మేధావులు అధికసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ప్రజాప్రతినిధులు లక్ష్మీనారాయణ, నాగన్నయాదవ్, జోహెబ్, డాని యేలు, మురళీసాగర్, తిరుపతయ్య, గంధం విజయ్, మంద రాము, మౌలాలీ, వెంకట్, రవి, మద్దిలేటి, నర్సింహ, రామకృష్ణ, లక్ష్మయ్య, అక్తర్ పాల్గొన్నారు.

బుద్ధారంలో వరంగల్ సభ పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

సభ సక్సెస్ చేయాలి

కొత్తకోట, ఏప్రిల్ 20 : ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివారం కొత్తకోట మండలంలోని నాటవెళ్లి, కనిమెట్ట, కానాయపల్లి వడ్డెవాట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామాల బీఆర్ఎస్ సర్పంచులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి దగ్గర మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో కొత్తకోట మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు జయప్రదం చేయాలని తెలిపారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ వేడుకను పండుగ వాతావరణంలా తలపించేలా జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక మల్లేశ్, మాజీ సర్పంచులు ఆకుల శ్రీనివాసులు, నాటవెళ్లి మాజీ సర్పంచ్ ఎద్దుల నాగేశ్, లక్ష్మణ్ నాయక్, నరేశ్‌గౌడ్, వెంకటయ్య, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, కనిమెట్ట గ్రామ మాజీ సర్పంచ్ గాదం పరమేశ్, వాకిటి బాలరాజు, మన్నెంకొండ, రాంచంద్రి యాదవ్, సురేశ్‌యాదవ్, బాబు, ప్రభాకర్ రెడ్డి, శివా చారి, వాకిటి దేవన్న, ఆంజనేయులు, బాల స్వామి పాల్గొన్నారు.

పెద్దమందడి : గ్రామాల్లో పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట మండలంలోని సమావేశం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి జిల్లా కేంద్రంలో గాంధీనగర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 20: రోడ్డుప్రమాదంలో వ్యక్తిమృతి చెందిన సంఘటన మండలంలోని ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం మేరకు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయిజిల్లా గొకానిపల్లెకు చెందిన డ్రైవర్ జగదీశ్ రెడ్డి(32) తన లారీలో శనివారం పామీడి నుంచి ధాన్యం లోడ్ చేసుకొని మహారాష్ట్రకు వెళ్తున్న సమయంలో మార్గం మధ్యలో ఇటిక్యాల మండలం పొగాకు కంపెనీ వద్ద శనివారం టీ తాగేందుకు ఆగారు, జగదీష్ రెడ్డి మూత్రవిసర్జన చేసి రోడ్డుదాటుతున్న సమయంలో ఎర్రవల్లి నుంచి కర్నూల్ వైపు అతివేగంగా వెళ్తున్న ద్విచక్రవాహనం ఆతడిని ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని కర్నూల్ దవాఖానాకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. లారీ క్లీనర్ ప్రతాప్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పాన్‌గల్, ఏప్రిల్ 20: మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన చిన్నపాగ పార్వతమ్మ మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్, మాజీ సర్పంచ్ జయరాములుసాగర్ అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతమ్మ అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకోగా రూ.42,500 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్, రమేశ్, లంకల రాజు, శ్యామ్‌గౌడ్, హేమవర్ధన్, కుర్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

వనపర్తి టౌన్/మల్దకల్ ఏప్రిల్ 20: ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కల్వరి చర్చి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ర్యాలీ, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కల్వరి టౌన్ చర్చి సంఘ సభ్యులు గాంధీనగర్, పాతజబారు, గాంధీచౌక్, ఖమాన్, యూకోబ్యాంకు వీధి, అంబేద్కర్ చౌరస్తా, మారెమ్మ కుంట, హరిజన్‌వాడలలో ర్యాలీ చేపట్టారు. అలాగే మల్దకల్‌మండలంలోని కుర్తిరావుల చెర్వు, పాల్వాయి, మల్దకల్, విఠలాపురం తదితర గ్రామంలో ఈస్టర్ డే సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున పురవీధుల గుండా కొవ్వొత్తుల ర్యాలీగా నిర్వహించినట్లు క్రైస్తవులు తెలిపారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో పలు వీధుల గుండా ర్యాలీ చేపడుతున్న కల్వరి చర్చి సంఘ సభ్యులు

మట్టి రోడ్లుగా మారుతున్న పట్టణ రోడ్లు

గద్వాలటౌన్, ఏప్రిల్ 20 : పల్లెల్లో..పట్టణాల్లో ఎక్కడ చూసినా గతంలో మట్టి రోడ్లు దర్శనమిచ్చేవి. కాని మారుతున్న కాలనుగుణంగా మారుమూల గ్రామాల్లోని చిన్న చిన్న గల్లీల్లో సైతం సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నది. కాని గద్వాలలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతుంది. పట్టణ రహదారులన్ని కూడ మట్టి రోడ్లుగా మార్చాలన్నది అధికారుల సంకల్పమో మరి...మట్టి రోడ్లు తిరిగి నిర్మాణం చేసి పల్లె వాతావరణాన్ని పట్టణంలో చూపించాలన్న తపనో మరి...రాష్ట్ర మంత్రి వస్తున్నాడన్న ఆత్రుతో తెలియదు మరి.. అధికారులు ఆగమేఘాల మీద పట్టణంలోని ప్రధాన రహదారులపై ఏర్పడి గుంతలను మట్టితో నింపేసి చదును చేశారు. పాలకుల, అధికారుల పనితనాన్ని చూసిన పట్టణ ప్రజలు అవురా ఇది కదా అభివృద్ధి అంటే మరి అన్నట్లు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న టెక్నాలజీను గుణంగా గంటల వ్యవధిలో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. కాని అలాంటి పనులు ఏమాత్రం చేపట్టకుండా.. ప్రభుత్వం ఎలాంటి భారం పడకుండా అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని పట్టణ ప్రజలు స్వాగతిస్తున్నారు. గుంతలు పూడ్చే బదులు తారు రోడ్ల స్థానంలో మట్టి రోడ్లు వేస్తే ఎంత బాగుటోదోనని హేళనగా మాట్లాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తమ చర్యలను మానుకుంటారో..ప్రజలు ఊహించనట్లుగానే నడుచుకుంటారో వేచి చూడాలి మరి.

రాజీవ్ సర్కిల్‌లో మట్టితో పూడ్చిన గుంతలు

పాఠశాలకు సరస్వతి విగ్రహం వితరణ

విగ్రహం ఆవిష్కరిస్తున్న స్నేహితులు

ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్ 20: మండలంలని బీచుపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 2010-11 టెన్త్‌క్లాస్ బ్యాచ్‌కు చెందిన అక్యపోగు భరత్‌రాజన్ మొదటి వర్ధంతిరి పరస్కరించుకొని ఆ బ్యాచ్‌కు చెందిన స్నేహితులు భరతరాజన్ జ్ఞాపకార్థం గురుకుల పాఠశాలకు రూ.70 వేల విలువగల సరస్వతి విగ్రహం వితరణ చేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,స్నేహితులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

పాన్‌గల్, ఏప్రిల్ 20: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ డ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. మండలంలోని దవాజీపల్లి, మాందాపూర్, గోప్లాపూల్, కేతేపల్లి, తెల్లర్లాళపల్లి గ్రామాల్లో వారు ఆదివారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో పండించిన వరిధాన్యం పంటకు రైతులకు ప్రభుత్వం కనీస మద్దతుధర రూ.2,800 ప్రకారంగా కొనుగోలు చేయడం తోపాటు సన్నరకం పంటకు రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం, సేదతీరేందుకు నీడ సౌకర్యం కల్పించాలని కోరారు. విక్రయించిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ బాలయ్య, మాజీ జెడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ వెంకటేశ్నా యాదవ్, డైరెక్టర్ ప్రసాద్‌గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, పుల్లారావు, ముంత భాస్కర్‌యాదవ్, రాము యాదవ్, బ్రహ్మయ్య, వెంకటయ్య యాదవ్, విండో సీఈవో భాస్కర్ గౌడ్ మాధవరావు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

అమరచింత, ఏప్రిల్ 20: రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకనే ఊరురా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఆత్మకూర్ మండలం రేచింతల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండలంలోని అరెపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ మండల అధ్యక్షుడు రహిమా తుల్లతో కలిసి ప్రారంభం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు తూల శ్రీనివాసులు పలువురు ప్రాథమిక సహకార సంఘం డైరక్టర్లు గ్రామస్థులు, రైతులు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రారంభం

గద్వాలటౌన్, ఏప్రిల్ 20 : ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే ఓపెన్ స్కూల్ పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు నిర్వహించిన పదోతరగతి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. జిల్లా కేంద్రంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు పదో తరగతి పరీక్షకు 401మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 37మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 364మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఇంటర్ పరీక్షలకు 537మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 500 మంది విద్యార్థులు హాజరు కాగా 37మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను ఇన్‌చార్జి డీఈవో అబ్దుల్ ఘని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

నేటి ప్రజావాణి రద్దు

గద్వాల, ఏప్రిల్ 20 : భూ భారతి కార్యక్రమం సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ సంతోష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈనెల 29వ తేదీ వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున ఈనెల 21వ తేదీ నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గ్రహించి కలెక్టరేట్‌కు ప్రజావాణి ఫిర్యాదులు ఇవ్వడానికి రావొద్దని సూచించారు.

బ్యాక్‌లాగ్ అర్హత పరీక్ష విజయవంతం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 20 : వనపర్తి జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన బ్యాక్‌లాగ్ అర్హత పరీక్ష విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా 360మంది విద్యార్థులకు గానూ 338మంది హాజరు కాగా 22మంది గైర్హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గురువయ్య తెలిపారు. 6,7,8,9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లకు ఈ పరీక్షలకు నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహించగా, జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల కేంద్రంలో మొత్తం 223 మంది బాలురకు గానూ 205మంది హాజరై 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 229 మంది విద్యార్థులకు గానూ 223మంది హాజరు కాగా 26మంది గైర్హాజరయ్యారు. మొత్తం రెండు కేంద్రాలకు 408మంది విద్యార్థులు హాజరు కాగా 54 మంది గైర్హాజరైనట్లు జిల్లా పరీక్షల విభాగాధికారి గణేశ్‌కుమార్ తెలిపారు.

ఎక్కువ ధరకు బీర్లు అమ్ముతున్నారని ఫిర్యాదు

- ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో వైరల్

గట్టు, ఏప్రిల్ 20 : బీర్లను ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువగా అమ్ముతున్నారని..ఓ మద్యం ప్రియుడు ఫిర్యాదు చేశాడు. దీనికి ఇన్‌స్టాగ్రామ్‌ను వేదికగా చేసుకున్నాడు. దీనికి సంబంధించి వివరాలు ఇవి. మండలంలోని బలిగేరలో దిగంబర స్వామి జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. దీన్ని వైన్ షాప్ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. బీర్లకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ముచేసుకుంటున్నారు. దీనిపై ఓ మద్యం ప్రియుడు గరం అయ్యాడు. నందన వైన్స్‌లో బీర్లకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారంటూ ఓ వీడియోను ఇన్ స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీనిపై అధికారులు స్పందించడం లేదని వాపోయాడు. ఈ వీడియో వైరల్‌గా మారింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రాజోళి, ఏప్రిల్ 20: మండల ప్రజలు ప్రకృతి వైపరీత్య